LV Prasad Eye Institute

# థైరాయిడ్ మీ కళ్ళను ప్రభావితం చేయగలదా?

*థైరాయిడ్ కంటి వ్యాధి – లక్షణాలు మరియు చికిత్స*

"థైరాయిడ్ కంటి వ్యాధి శారీరికంగా థైరాయిడ్ రుగ్మతతో బాధపడుతున్నవారికి రాగల ఒక ఆటోఇమ్యూన్ కంటి సమస్య. థైరాయిడ్ సాధారణ స్థాయిలలో ఉన్నవారికికూడా ఈ సమస్య ఉండవచ్చు. సాధారణ కంటి ఉపసంహారణనుంచి కళ్ళు పొడిబారడం మరియు నీరుకారడంనుంచి తీవ్రమైన నొప్పి, కంటి చుట్టూ ఉన్న టిష్యూల వాపు, కళ్ళను మూయలేకపోవడం, కంటి కదలికలలో పరిమితి, ద్వంద్వ దృష్టి, మరియు చూపు కోల్పోవడంవంటి తీవ్రమైన సమస్యలవరకూ లక్షణాలు ఉంటాయి. ఫిర్యాదులు పగటివేళలలో ఎక్కువగా ఉంటాయి మరియు తరచుగా రోజులు మరియు వారాలపాటు తీవ్రతలో హెచ్చుతగ్గులు ఉంటాయి. థైరాయిడ్ కంటి వ్యాధికి క్రియాత్మక మరియు క్రియారహిత దశ ఉంటుంది. క్రియాత్మక దశకు వైద్య చికిత్స అవసరం, తరువాతి క్రియారహిత దశలో శస్త్రచికిత్స సాధారణ రూపాన్ని పునరుద్ధరిస్తుంది. రోగికి సమస్య చాలా నిరాశగా ఉంటుంది. అందుకని, ఈ సమస్యపట్ల ప్రజలు జాగరూకతతో ఉండటం చాలా ముఖ్యం. థైరాయిడ్ రుగ్మత ఉన్నవారు కంటి సంబంధిత సమస్యలను తోసిపుచ్చడానికి క్రమబద్ధంగా తమ కళ్ళకు పరీక్ష చేయించుకోవాలి," అన్నారు **డా కావ్య ఎం బెజ్జంకి, ఆక్యులోప్లాస్టీ కన్సల్టెంట్, కోడె వెంకటాద్రి చౌదరి ప్రాంగణం, ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ, విజయవాడ.**

**థైరాయిడ్ కంటి వ్యాధి:** థైరాయిడ్ రుగ్మత ఒక ఆటోఇమ్యూన్ సమస్య. ఇందులో మన శరీరమే మన రక్షణా నిర్మాణంపై దాడిచేస్తుంది. ఇది మన శరీరం అత్యధికంగా థైరాయిడ్ హార్మోన్లను విడుదలచేసే హైపర్ థైరాయిడిజం లేదా సరిపడినంత హార్మోన్లను విడుదలచేయని హైపో థైరాయిడిజంవలన సంభవించవచ్చు. ఈ రెండు రకాలవలన థైరాయిడ్ కంటి వ్యాధి రావచ్చు. అయినప్పటికీ, థైరాయిడ్ కంటి వ్యాధి సాధారణ స్థాయి థైరాయిడ్ హార్మోన్లు ఉన్నవారికికూడా రావచ్చు. థైరాయిడ్ కంటి వ్యాధికి ఒక ప్రత్యేక మార్గం ఉన్నది – దీనిని కంటి నిపుణులు గుర్తించిన విధంగా రెండు దశాలుగా విభజించవచ్చు: 'క్రియాత్మక' దశ అనేది వ్యాధి ప్రారంభం, ఇది సాధారణంగా 12-18 నెలలు ఉంటుంది. ఇందులో కంటికి అత్యధిక హాని జరుగుతుంది. ఒకసారి క్రియాత్మక దశ ముగిసినప్పుడు, రోగి 'క్రియారహిత' దశలోకి ప్రవేశిస్తాడు. ఇందులో వ్యాధి అనంతర ప్రభావాలు కొనసాగుతాయి.

**ఎవరికి ప్రమాదం ఉన్నది:** థైరాయిడ్ కంటి వ్యాధి స్త్రీలలో ఎక్కువగా వస్తుంది, సాధారణంగా 30-50 వయోవర్గంలో కనబడుతుంది, మరియు 50 ఏళ్ల వయస్సు తరువాత తీవ్రతరంగా ఉంటుంది. దీర్ఘకాలంగా ధూమపానం చేస్తున్నవారికి,

కుటుంబంలో థైరాయిడ్ కంటి వ్యాధి ఉన్నవారికి మరియు అధిక స్థాయిలో ఒత్తిడి ఉన్న రోగులకు థైరాయిడ్ కంటి వ్యాధి వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది.

**రోగనిర్ధారణ:** నేత్ర నిపుణులచే కంటి వైద్య మూల్యాంకనం చేయడంద్వారా థైరాయిడ్ కంటి వ్యాధి నిర్ధారించబడుతుంది. థైరాయిడ్ హార్మోన్ స్థాయిలు మరియు యాంటీబాడీల స్థాయిలు మరీ ఎక్కువగా లేదా మరీ తక్కువగా ఉన్నాయా అని పరీక్షించడానికి వారు రక్తపరీక్షలు చేయించుకొమ్మంటారు. అవసరమైనప్పుడు కంప్యూటెడ్ టోమోగ్రఫీ (సిటి స్కాన్) లేదా మాగ్నెటిక్ రెజొనెన్స్ ఇమేజింగ్ (ఎంఆర్ఐ) తో కంటి ఇమేజింగ్ సూచించబడుతుంది.

**చికిత్స:**

- **క్రియాత్మక దశ:** స్టెరాయిడ్లతో థైరాయిడ్ స్థాయిల నియంత్రణ లేదా చికిత్స థైరాయిడ్ కంటి వ్యాధిని వెనుకకు మరలుస్తుందనేది ఒక సామాన్యమైన అపోహ. ఇది చాలా అరుదుగా జరుగుతుంది. క్రియాత్మక దశలో చేసే చికిత్సలో లూబ్రికేటింగ్ కంటి మందుచుక్కలు మరియు వాపు తగ్గడానికి స్టెరాయిడ్లు ఉంటాయి. అదే సమయంలో, థైరాయిడ్ స్థాయిలు అస్తవ్యస్తంగా ఉంటే, ఎండోక్రొనాలజిస్టును సంప్రదించి వాటిని నియంత్రించవలసి ఉంటుంది. ఈ క్రియాత్మక దశను మండుతున్న ఇంటితో పోల్చవచ్చు. అది మండుతున్నప్పుడు, అగ్నిమాపక సిబ్బంది (డాక్టర్) నీరు లేదా అగ్నిమాపక పరికరంతో (స్టెరాయిడ్లు) మంటను (రోగనిరోధక వాపు) ఆర్పడంపై కేంద్రీకరిస్తారు. మండుతున్నప్పుడు ఇంటిని తిరిగి కట్టలేము కదా! త్వరితంగా శస్త్రచికిత్స జరిపించడానికి మీరు త్వరగా క్రియారహిత దశకు చేరడానికి 'క్రియాత్మక' దశలో వైద్య చికిత్స 'ఫాస్ట్-ఫార్వర్డ్' మీటను కేవలం నొక్కుతుంది.
- **క్రియారహిత దశ:** రోగులలో అధిక శాతం తమ సాధారణ రూపాన్ని కోల్పోతారు. తమ సహజ రూపాన్నితిరిగి పొందడానికి కళ్ళకు **కాస్మెటిక్ సర్దుబాటు** చేయించుకుంటారు. వైకల్యాన్ని సరిచేయడానికి శస్త్రచికిత్సలు చేయడానికి ఈ క్రియారహిత దశ సరైన సమయం. **'కీ-హోల్ డీకంప్రెషన్'** అవసరమైన అత్యంత సాధారణ శస్త్రచికిత్స. మీరు కంటి సాకెట్టును ఐస్ క్రీమ్ కోనుతో పోలిస్తే, ఐస్ క్రీమ్ స్కూపును కంటిగుడ్డుగా ఊహిస్తే, కనుగుడ్డు దాని సహజ స్థానంలోనికి తిరిగి సడలించడానికి వీలుకల్పించడానికి డీకంప్రెషన్ శస్త్రచికిత్స ఈ కోనును (కనబడని కోతలద్వారా) విస్తరిస్తుంది.

విజయవాడలోని ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ కోడె వెంకటాద్రి చౌదరి ప్రాంగణం థైరాయిడ్ కంటి రుగ్మతలకు చికిత్స చేయడానికి సమగ్ర రోగనిర్ధారణ, వైద్య, మరియు శస్త్రచికిత్సా సేవలను అందజేస్తున్నది.